


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం బాపట్ల

శనివారం 9 ఆగస్టు 2025 పేజీలు 8


- ‘లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం’కు ప్రభుత్వం శ్రీకారం
- అక్రమ లే అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణకు సువర్ణ అవకాశం
- ఎంతో కాలం నుంచి పరిష్కారానికి నోచుకొని ప్లాట్లకు మోక్షం
- ఒంగోలు నగర పరిధిలో 374 అనధికార లే అవుట్‌లు గుర్తింపు
- ‘ఎల్ఆర్‌సి’ స్కీం ద్వారా మున్సిపాలిటీకి రూ.10 కోట్లు వరకు ఆదాయం
- స్కీంకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం, అక్టోబరు 24 వరకు అవకాశం
- ‘ఎల్ఆర్ఎస్’ స్కీంను సద్వినియోగం చేసుకోవాలి
- నగరంలో స్కీంపై విస్తృత అవగాహన, హెల్ప్ డెస్క్: 9494178304
- ఒంగోలు నగరపాలకసంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు వెల్లడి



# అనధికార లే అవుట్లకు రాజమార్గం

**ఒంగోలు, మేజర్‌న్యూస్ :** అనధికార లే అవుట్ల యజమానులకు, ప్లాట్ల యజమాలకు రాష్ట్ర ప్రభుత్వం సువర్ణ అవకాశం కల్పించింది. ఏళ్ల తరబడి రెగ్యులరైజేషన్‌కు నోచుకొని లే - అవుట్లకు ప్రభుత్వం రాజమార్గం చూపిస్తూ ‘ఎల్ఆర్ఎస్’ స్కీమ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నం.134 ఎం.ఎ, యు.డి డిపార్ట్‌మెంట్ 26.07.205 ద్వారా అక్రమ లే - అవుట్ ప్లాటుకు క్రమబద్ధీకరించుటకు లే అవుట్ రెగ్యులరేషన్ స్కీమ్ (ఎల్.ఆర్.ఎస్)ను ప్రవేశపెట్టింది. ఈ స్కీం ద్వారా ఎన్నో అక్రమ లేవుట్లకు మోక్షం లభించనుంది. ప్రస్తుతం ఒంగోలు నగర పరిధిలో అనాధికార లే అవుట్‌లు పదుల సంఖ్యలో ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, పర్మిషన్ తీసుకోకుండా ఉన్న లేఅవుట్ కోకొల్లలు. కొన్ని ప్రభుత్వ నిబంధనలతో లే అవుట్‌లు ఉన్నప్పటికీ రెగ్యులరైజేషన్ చేసుకోకుండా అలానే కొన్ని ఉండిపోయిన పరిస్థితి. ఇలాంటి వాటికి అక్రమ లేఅవుట్లకు సక్రమంగా మిగతా 6లో...



## నకిలీ వార్తలు, తప్పుడు సమాచారాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలేవి

### పార్లమెంట్‌లో ఎంపి మాగుంట ప్రశ్న

ఒంగోలు, మేజర్‌న్యూస్: నకిలీ వార్తలు, తప్పుడు సమాచారాల నివారణకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఏపిలో ప్రభుత్వ తనిఖీ యూనిట్ల సమాచారంతో ఇంటర్నెట్‌లో నకిలీ వార్తలు, తప్పుడు సమాచారాలు ఇచ్చే అన్ని ప్రసార మాధ్యమాలు, నిర్వహిస్తున్న కంపెనీలు, వ్యక్తుల గుర్తింపు, వసూలుచేసిన మొత్తం, ప్రైవేటు తనిఖీ యూనిట్ల వాడకం గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలో ఎంపి మాగుంట మిగతా 6లో...

## ప్రభుత్వాసుపత్రిలో కార్పొరేట్ వైద్యం

### కొండేపి ప్రభుత్వాసుపత్రిలో తొలిసారి మహిళకు సిజేరియన్ డెలివరీ

### విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు తెలిపిన మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి





కొండేపి, మేజర్‌న్యూస్ : కొండపి ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళకు సిజేరియన్ డెలివరీ చేసిన వైద్య బృందానికి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందనలు తెలిపారు. గురువారం నాడు కొండపి మండలం గుర్రపడియకు చెందిన సొంగా గౌతమి పురిటి నొప్పులతో ఆస్పత్రిలో చేరింది. సాధారణ కాన్పు కష్టంగా మారిన తరుణంలో వైద్యులు సిజేరియన్ డెలివరీ చేశారు. తల్లి, బిడ్డ సురక్షితంగా ఉన్నారు. ఈ సందర్భంగా గైనకాలజిస్ట్ డా. కె నాగమణి, డా.గీత, డా.నిఖిల్, డా. వరుణ్ తేజ్, ఆసుపత్రి సిబ్బందిని మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొండపి ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటిసారి సిజేరియన్ డెలివరీ చేయడం అభినందనీయమని, ఇది ఆసుపత్రిలో అందుతున్న నాణ్యమైన వైద్యసేవలకు నిదర్శమన్నారు. కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందని, ప్రభుత్వ మిగతా 6లో...



## శ్రీహరిహర క్షేత్రంలో వైభవంగా కుంకుమార్చనలు

వివరాలు 8లో

# సారథ్యం యాత్ర సక్సెస్‌పై ఏలూరి హర్షం



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో, జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన సారథ్యం యాత్ర ఘన విజయంతో ముగిసింది. ఈ విజయానికి కృషి చేసిన ప్రజలు, కార్యకర్తలు, హిందూ బంధువులందరికీ బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ ఉదయం జరిగిన శాఖ కార్యక్రమంలో వ్యాయామం ద్వారా ఆరోగ్య పరిరక్షణతో పాటు దేశభక్తి భావన పెంపొందుతుందని, దేశం కోసం ధర్మబద్ధంగా సేవ చేయాలనే సంకల్పం కలుగుతుందని వివరించారు. అనంతరం జరిగిన చాయ్ పే చర్చలో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ప్రజల సాధక-బాధలను ప్రత్యక్షంగా విన్నారని, వాటి పరిష్కారం కోసం ఆయన కృషి చేస్తారనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందని తెలిపారు. మధ్యాహ్నం నిర్వహించిన శోభాయాత్రలో ప్రజలలో జాతీయ భావం పెంపొందించడమే కాకుండా, దేశసేవలో స్ఫూర్తిని కలిగిం చేలా బలమైన సందేశం ఇచ్చారని ఆయన అన్నారు. పశ్చిమ ప్రకాశం ప్రాంతం వెనుకబాటు సమస్యను తొలగించేందుకు కృషి చేయడంతో పాటు, జిల్లాలో అత్యంత ప్రాధాన్యమైన వెలిగొండ ప్రాజెక్ట్‌ను కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందని మాధవ్ హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పనుల గురించి కార్యకర్తలకు వివరించి, వాటిని ప్రజల్లో విస్తృతంగా చేర్చేందుకు మార్గనిర్దేశం చేశారని డాక్టర్ ఏలూరి అన్నారు. దీంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి ఎజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లేం దుకు బలమైన ప్రణాళిక సిద్ధమైందని ఆయన పేర్కొన్నారు. సారథ్యం యాత్రలో ప్రతి అడుగులో కార్యకర్తల విశేష భాగస్వామ్యం, ప్రజల అపార ఆదరణ రాష్ట్రంలో బీజేపీ వేగంగా ఎదుగుతోందనే సంకేతమని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఈ విజయం బీజేపీ కార్యకర్తల అంకితభావానికి నిదర్శనమని ఆయన ప్రశంసించారు. జిల్లాలో మాధవ యాత్ర విజయవంతం పట్ల డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.



## రాతి ముఖమండపానికి రూ 1,01,116లు విరాళం

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ రాతి ముఖమండపం నిర్మాణానికి పంగులూరు మండలం ఆరికట్లవారిపాలెం కు చెందిన మాగులూరి దశరథ రామాంజనేయులు,లక్ష్మీ దంపతలు,వారి కుమారుడు మధు సాత్విక్ శుక్రవారం ఉదయం ఆలయ కమీషనర్ మదమంచి తిమ్మానాయుడుకి రూ 1,01,116/- విరాళం అందించారు. ఆ మేరకు తగు రసీదును, స్వామివారి ప్రసాదం, దాతకు అందించారు. వీరి వెంట తెదేపా నాయకులు మాగులూరి గోపాలకృష్ణమూర్తి ఉన్నారు.



## చెత్త సేకరణ కేంద్రం పరిసరాల శుభ్రం

నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం గ్రామానికి చెందిన చెత్త సేకరణ కేంద్రం పరిసరాలను ఎంపీడీఓ శ్రీనివాసరావు శుక్రవారం పరిశుభ్రం చేయించారు. జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి నగరం-ముత్తుపల్లి రహదారిలో వున్న నగరం గ్రామానికి చెందిన డంపింగ్ యార్డును పరిశీలించి పారిశుద్య పరిరక్షణకై ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బందిలేకుండా తగిన చర్యలు తీసికోవాలన్న సూచన మేరకు ఎంపీడీఓ శ్రీనివాసరావు కేంద్రం పరిసరాల్లోని పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రపర్చారు. సేకరణ కేంద్రం వద్ద దుర్గంధం వెదజల్లకుండా బ్లీచింగ్ చల్లించారు.

## నేడు ఉల్లిపాలెం విద్యుత్తు సరఫరాకు అంతరాయం



నగరం, మేజర్‌న్యూస్: రేపల్లె 132/33కెవి సబ్ స్టేషన్ పరిధిలోని 33కెవి ఉల్లిపాలెం ఫీడర్ మరమ్మత్తుల నిమిత్తం రేపు అనగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నగరం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎండి నాగుల్‌మీరా తెలిపారు. మండల పరిధిలోని మంత్రిపాలెం, సజ్జావారిపాలెం, ఉల్లిపాలెం, బుద్దాంలంక, చిరకాలవారిపాలెం, కొలగానివారిపాలెం, ఏలేటి పాలెం, బెల్లంవారిపాలెం, ధూళిపూడి, అద్దంకివారిపాలెం గ్రామాలతోపాటు శివారు గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని నాగుల్‌మీరా తెలిపారు.



## అమరజవాన్ల పేర్లను జిల్లాలకు పెట్టాలి: తాండ్ర

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన అదేవిధంగా పేర్లు మార్పు విషయంలో అమర జవాన్ల పేర్లు కూడా పరిగణలోకి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. బాపట్ల నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాల పేర్లు మార్పు విషయంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక కమిటీని వేసి, నెల రోజులలో పూర్తి చేయాలని ఆదేశాలు ఇవ్వటం సంతోష దాయకం అన్నారు. ఈ నిర్ణయాన్ని మాజీ సైనికుల తరపున స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. అయితే, జిల్లాలకు పేర్లు ఖరారు చేసే క్రమంలో దేశం కోసం పోరాడుతూ, దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన అమర జవాన్ల పేర్లను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అని సూచించారు. అమర జవాన్ల పేర్లు జిల్లాలకు పెట్టడానికి రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలన్నారు. సమావేశంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు అబ్దుల్ రజాక్, తాడివాక రుక్మధర రావు, తదితరులు పాల్గొన్నారు.

## సినీ రచయిత మోదుకూరి జాన్సన్ 89వ జయంతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆధునిక తెలుగు నాటక రంగంలో మోదుకూరి జాన్సన్ రచించిన నటనాలయం నాటకం ఒక సరికొత్త ప్రభంజనాన్ని సృష్టించిందని రావూరి నరసింహ వర్మ వివరించారు. మోదుకూరి జాన్సన్ 89వ జయంతి సభ బాపట్ల లోని జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగింది. ఈ సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. 1978 నాటి అసెంబ్లీ ఎన్నికల్లో సినీ నటులు దర్శకులు కోన ప్రభాకర్ రావు ఒకవైపు సినీ నిర్మాత ముప్పలనేని శేషగిరిరావు మరోవైపు సినీ రచయిత మోదుకూరి జాన్సన్ ఇంకో వైపు పోటీ చేసి రాజకీయాలలో సినీ రంగ ప్రాముఖ్యతను తెలియజేశారన్నారు. ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ జాన్సన్ మరో ప్రప ంచం, దేశోద్ధారకుడు, మానవుడు దానవుడు, సోగ్గాడు, ఇంద్రధనస్సు వంటి చిత్రాలకు రచన చేశారన్నారు. వీరు రచించిన కదిలింది కరుణరథం అనే పాట అజరామ రంగా నిలిచి పోయిందన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ జాన్సన్ నటనాలయం, దేవాలయం, హృదయాలయం, వంటి నాటకాలు దక్కాభిషేకం అనే నవల కాకి అనే కావ్యాన్ని కూడా రచించారన్నారు. ఈ సభలో కీర్తి వెంకటేష్,మర్రి మాల్యాద్రి రావు,ఎం. జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, దగ్గుమల్లి శామ్యూల్,బి. శ్రీరామచంద్రమూర్తి, కే కాళి దాసు తదితరులు జాన్సన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం ఉపేక్షించదు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు అన్నారు. శుక్రవారం బాపట్ల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కలియుగ వెంకటేశ్వర స్వామి కొలువైన పవిత్ర తిరుమల తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో వైసీపీ అనుచరుడు దళిత యువ కుడిపై చేసిన దాడిని ఖండిస్తున్నామన్నారు. ఈ దాడి కేవలం వ్యక్తిపై జరిగిన దౌర్జన్యం మాత్రమే కాదని దళిత సమాజంపై వైసీపీ నాయకత్వం చూపిస్తున్న దామనకాండకు నిదర్శనమని చెప్పారు. వైసీపీ నాయకుడు భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ రెడ్డి కార్యాలయంలో వైసిపి రౌడీలు దళిత యువకుడిని బంధించి స్పృహ కోల్పోయే విధంగా క్రూరంగా దాడి చేశారని దారుణ ఘటనను వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తూ బాధితులను భయపెడుతు న్నారని మండిపడ్డారు. దారుణమైన ఘటన పవిత్రమైన పుణ్యక్షేత్రం తిరుపతిని అపవిత్రం చేయటమే కాకుండా రౌడీయిజంతో సమాజంలో భయాందోళనలో సృష్టించటానికి స్పష్టమైన ఆధారం అన్నారు. రౌడీయిజం చేయటం ప్రెస్ మీట్ లు పెట్టి సుద్దపూస స్టేట్మెంట్లు ఇవ్వడం పవిత్రమైన తిరుమల పవిత్రతను దెబ్బతీసే విధంగా నిత్యం ఘర్షణాలు చేయటం పరిపాటిగా మారింద న్నారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని ఈ కిరాతకానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల టీడీపీ క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరభంగా ప్రజల నుండి పలు రకాల అర్జీలను టిడిపి నేతలు అందుకున్నారు. స్వీకరించి ప్రతి అర్జీని కన్సన్ డిపార్ట్మెంట్స్‌కు పంపించి త్వరగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మొత్తంగా సుమారుగా 170 అర్జీలు రాగా అందులో పెన్షన్ 45 అర్జీలు, ఇళ్ల స్థలాలు 110 అర్జీలు,ఇతర సమస్యలు 15 అర్జీలు అందాయా న్నారు. ఈ కార్యక్రమంలో చీరాల మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, టిడిపి చీరాల మండల అధ్యక్షుడు గంజి పురుషోత్తం, మాజీ సర్పంచ్ జంగిలి రాముడు, ఏఎంసీ డైరెక్టర్ కారంపూడి పద్మిని తదితరులు పాల్గొన్నారు.



## వల్లూరమ్మ దేవస్థానం హుండీ ఆదాయం రూ.23 లక్షలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలం లోని వల్లూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లూరమ్మ దేవస్థానం నందు శుక్రవారం 133 రోజులకు భక్తుల హుండీలను లెక్కించగా రూ, 2347024 లక్షల రూపాయలు ఆదాయం వచ్చినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి బి.రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సిహెచ్ వేణుగోపాలరావు, కరూర్ వైశ్యా బ్యాంక్ సిబ్బంది, అర్చక స్వాములు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నట్లు రమేష్ బాబు తెలిపారు.

## నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను: సయ్యద్ గౌస్‌మొహిద్దీన్



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా పార్టీ మైనార్టీ విభాగంలో కీలక పదవి ఇచ్చినందుకు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై నమ్మకముంచి ఇచ్చిన ఈ పదవికి న్యాయం చేస్తానని, పార్టీలో పదవి ఇచ్చిన వై.యస్.జగన్‌కు పదవి వచ్చేందుకు సహకరించిన మార్కాపురం నియోజకవర్గ వైకాపా దర్శి ఇన్చార్జ్ అన్నా రాంబాబుకి, నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జంకె వెంకట రెడ్డికి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి కారుమూరి నాగేశ్వరరావుకి రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా కి నాకు అభిమానించే ప్రజలకు, కార్యకర్తలకు నాయకులకు మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చేలా తన వంతు పాత్ర పోషిస్తానని ఆయన తెలిపారు. వైసీపీ పాలనలో మైనార్టీలకు జరిగిన సంక్షేమం గురించి చేసిన పనులను విస్తృతంగా ప్రచారం చేస్తానని ఆయన వెల్లడించారు. కూటమి సర్కార్ వచ్చాక మైనార్టీలకు జరుగుతున్న అన్యాయంపై రాష్ట్ర వ్యాప్తంగా నున్న మైనార్టీ ప్రజలకు తెలియజేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడలకు జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు ఎంపిక

వేటపాలెం, మేజర్‌న్యూస్: 'హాకీ మాంత్రికుడు' ధ్యాన్ చంద్ జయంతి ఈ నెల 29 ("నేషనల్ స్పోర్ట్స్ డే") సందర్భంగా గురువారం బాపట్లలో రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు సెలక్షన్స్ జరిగినవి. ఈ పోటీలలో వేటపాలెం గర్ల్స్ హైస్కూల్‌కు చెందిన కె.గాయత్రి, పి.బిందు వాలీబాల్ విభాగంలో షేక్ నస్రిన్, ఎల్. వైష్ణవి కబడ్డీ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఈ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 11 నుండి 14 వరకు గుంటూరు నందు జరుగు రాష్ట్ర స్థాయి పోటీల్లో బాపట్ల జిల్లా తరపున పాల్గొంటారు. వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు జడ దేవబిక్షం, జరుబుల శ్రావణి లకు, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీలకు ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## ఆగి ఉన్న లారీని మినీ లారీ ఢీకొనడంతో ఒకరి మృతి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఆగి ఉన్న వాటర్ ట్యాంక్ లారీని మినీ లారీ ఢీకొనడంతో డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలోని వీరేపల్లి జంక్షన్ సమీపంలో 16వ నెంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ అంకమ్మ వివరాల మేరకు నేషనల్ హైవే అథారిటీకి చెందిన వాటర్ ట్యాంక్ లారీ రోడ్డు మధ్యలో ఉన్న చెట్లకు నీరు పోస్తున్న సమయంలో వెనుక వైపు నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిం ది.డ్రైవర్ మహమ్మద్ రియాజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృత్యుడు తమిళనాడు రాష్ట్రంలోని పాండురంగ నగర్‌కు చెందిన వ్యక్తి ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రత పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూర పాడు గ్రామంలోని శ్రీ గంగా పర్వత వర్ధిని సోమేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలచే సామూహిక వరలక్ష్మీ వ్రతం, కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వరలక్ష్మీదేవి అమ్మవారిని సర్వాంగ సుందరంగా పూల మాలలతో అలంకరించి విగ్నేశ్వరపూజ, పుణ్యాహ వాచనము, చక్ర పరిమాలస్వామి వారికి అభిషేకము, కలశారాధన, అమ్మవారికి కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమం ఆలయ పూజారులు నుదురుపాటి రమణయ్య, ఉద్దండం రమణయ్య, జి.వాసు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా వరలక్ష్మి వ్రత పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శ్రావణ శుక్రవారం వరలక్ష్మివ్రతం పూజలను శుక్రవారం మండలకేంద్రమైన సిఎస్ పురం సహా గ్రామాల్లో మహిళలు వరలక్ష్మీదేవి వ్రత పూజలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని అతిపురాతన మహిమాన్వితమైన శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు శ్రావణమాసం మూడవ శుక్రవారం శ్రావణ వరలక్ష్మీవ్రతం పూజలు దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీకామాక్షి అమ్మివారికి చంద్రమౌళీశ్వరస్వామికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీకామాక్షి అమ్మవారికి శ్రీచక్రంకు వర లక్ష్మివ్రత అష్టోత్తర శతనామ కుంకుమార్చన పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా మండలంలోని పరిసర గ్రామాల నుండి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రావణమాసం శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా మండలంలో గ్రామాల్లో మహిళలు ఇళ్ల ముందు రంగులముగ్గుల అలంకరణ చేసి నూతనవస్త్రాలు ధరించి శ్రావణ వరలక్ష్మీదేవి వ్రతం పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కోలాహలం నెలకొన్నది.

# గుడిపాటి రవి కుమార్తె పుష్పాలంకరణకు హాజరైన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని కంబాలపాడులో జరిగిన టిడిపి యువ నాయకులు గుడిపాటి రవి, తనుజా ల కుమార్తె ప్రగ్య జైస్వాల్ పుష్పాలంకరణ కార్యక్రమానికి టిడిపి నాయకులు హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఏఎంసి చైర్మన్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, టీ ఎన్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరి కుంట్ల అనిల్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, టీఎన్ఎఫ్ జిల్లా కార్యదర్శి గౌస్ బాషా, మాదాల వారి పాలెం, ఉప్పలపాడు సొసైటీల అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వర్రెడ్డి, ఉలవ గోపి, కంబాలపాడు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ఆవులూరి కోటప్ప నాయుడు, నాయకులు తానికొండ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో డాక్టర్ లలిత్‌సాగర్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలవరం గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమానికి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ హాజరయ్యారు. ఆ గ్రామంలోని ఎస్‌సి కాలనీలో ధారా సుబ్బారావు కుమారి దంపతుల కుమారులు గోపికృష్ణ బాలకృష్ణ వివాహ కార్యక్రమానికి డాక్టర్ లలిత్ హాజరయ్యారు. పెండ్లి కుమారులకు వివాహ శుభాకాంక్షలును డాక్టర్ సాగర్ తెలియజేశారు. మా కాలనీలో జరిగిన పెళ్లిళ్లకి నాయకులు పిలిచిన రాలేదని మొట్టమొదటిసారిగా మీరు వచ్చారని పెండ్లి కుమార్ తండ్రి సుబ్బారావు సాగర్‌తో చెబుతూ కన్నీటి పర్యంతమయ్యారు డాక్టర్ లలిత్ సాగర్‌కు కాలనీవాసులుఘన స్వాగతం పలికారు డాక్టర్ సాగర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి, ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, పోలవరం మాజీ సర్పంచ్ మాలెంపాటి మల్లికార్జునరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కదిరి పార్ధసారధి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అరివేముల పంచాయతీ జంగంవారిపల్లె గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు గెనుపుల శ్రీనివాసులురెడ్డి, హైమావతి దంపతుల కుమారుడు మహేష్ రెడ్డి, సుస్మితరెడ్డి వివాహ వేడుకల సందర్భంగా గురువారం రాత్రి కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి, పలువురు నాయకులు పాల్గొని నూతన వధూవరులు మహేష్ రెడ్డి, సుస్మితరెడ్డిలను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్ధసారధి వెంట పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లిన ఇద్దరు విద్యార్థులు మృతి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జమ్మి దోర్నాల ఎస్సీ పాలెంకు చెందిన పులుకూరి అద్భుత కుమార్, పులుకూరి పవన్ కుమార్ ఇద్దరు విద్యార్థులు చిన్న గుడిపాడు చెరువు ఒడ్డుకు వెళ్లి దానిలో ఈతకు దిగారు. లోతు తెలియకపోవడంతో ఇద్దరూ అందులో మునిగిపోయారు. సరదాగా ఈత కొట్టేందుకు నీటి కుంటలో దిగటంతో నీటి గుంట అధిక లోతు ఉండటంతో ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. వారి తల్లిదండ్రులు బంధువులకు ఈ విషాదము, తీవ్ర దుఃఖాన్ని మిగిల్చింది. బంధువుల రోదనలు విన్నంతగా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పెద్ద దోర్నాల ఎస్సై వి.మహేష్ వారి సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది మండలంలోని ఈదర గ్రామానికి చెందిన అబ్బున పద్మాకర్ రెడ్డి సుబాబుల్ కర్ర లోడ్ చేసేందుకు నూజెండ్ల మండలం భూమాయపాలెంకు వెళ్లారు. లోడు చేసుకొని తిరిగి వచ్చే క్రమంలో లారీకి విద్యుత్ వైర్ తగిలింది. విద్యుత్ వైర్‌ను తప్పించే క్రమంలో షాకు గురై పద్మాకర్ రెడ్డి కిందపడ్డాడు తోటి కూలీలు అతన్ని వినుకొండ హాస్పిటల్ తరలించగా అప్పటికే మృతి చెందాడు మృతదేహాన్ని స్వగ్రామమైన ఈదర తీసుకొచ్చారు అతని మృతితో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: సబ్ స్టేషన్, లైన్ మరమత్తులు దృష్ట్యా శనివారం చీమకుర్తి మండల పరిధిలోని పి.నాయుడుపాలెం, పాటిమీడిపాలెం, బండ్లమూడి. టీ గుడిపాడు, వై.గుడిపాడు, పల్లామల్లి, గాడిపర్తివారిపాలెం మరియు మంచికలపాడు గ్రామాలకు చెంది యున్న గృహ, గృహేతర మరియు పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉదయము 9.00 నుండి మధ్యాహ్నం. 1.00గంటల వరకు అంతరాయం కలుగుచున్నది కావున వినియోగదారులు సహకరించగలరు చీమకుర్తి విద్యుత్ శాఖ ఇంజనీర్ టి. చంద్రశేఖర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# మద్యం తాగి వాహనాలు నడపరాదు : ఎస్ఐ వెంకటేశ్వరనాయక్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుని కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రహదారుల జంక్షన్ల వద్ద వాహనదారులను వాహనాలను తనిఖీచేసి సరైన పత్రాలు లేని పలువురు వాహనదారులకు రుసుం వేశారు. ఈ సందర్భంగా యస్ఐ మాట్లాడుతూ వాహనదారులు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా వాహనాలకు సంభందించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని అదేవిధంగా అతివేగం అత్యంత ప్రమాదకరం అని గుర్తించి తగినవేగంతో వాహనాలు డ్రైవింగ్ చేయాలని ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూడాలని చట్టాన్ని అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఐ, పోలీసు సిబ్బంది ఉన్నారు.



## లక్ష గాజులతో శ్రీ అమ్మవారి అలంకరణ

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉల్లిపాలెం శ్రీ భ్రమరాంబ చిన్న మల్లేశ్వర దేవస్థానంలో వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా అమ్మవారిని గాజులతో అలంకరించారు. భక్తుల సహాయ సహకారాలతో శ్రీ అమ్మవారికి అవసరమైన లక్ష గాజులు సమకూర్చి, అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు. స్థానిక సూర్యలంక రోడ్డులో గల తన కార్యాలయంలో నియోజక వర్గ ప్రజల నుంచి శుక్రవారం వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు కేబుల్ ప్రసారాల సమస్య, తల్లికి వందనం పడలేదని, కారుణ్య నియామకాల కేటాయింపుకు చర్యలకు విజ్ఞప్తి, పొలం సరిహద్దు గొడవలు, తప్పుడు రిజిస్ట్రేషన్లు, స్మశానానికి బాట వంటి ఫిర్యాదులు వచ్చాయన్నారు. అర్జీలు పరిశీ లించి సంబంధిత అధికారుల తో మాట్లాడి వెంటనే పరిష్క రించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజలు, పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయస్వామి పాలకమండలికి నోటిఫికేషన్ విడుదల



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగర కొండ ప్రసన్నాంజనే యస్వామి దేవ స్థాన పాలకమండలి నియామకానికి సంబం దించిన నోటిఫికేషన్ ప్రభుత్వ కార్యదర్శి వినయిచంద్ శుక్రవారం విడుదల చేశారు. రాష్ట్రంలోని రూ.కోటి నుంచి రూ. ఐదు కోట్ల లోపు ఆదాయం వచ్చే 56 దేవాలయాల పాలకమండళ్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆ మేరకు ప్రసన్నాంజనేయస్వామి దేవస్థాన పాలకమండలి నియామకానికి నేటి నుంచి 20 రోజుల్లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ ధరఖాస్తులను కార్యాలయంలో నేరుగా సమర్పించాల్సి ఉందని సహాయ కమిషనర్ వెల్లడించారు. ఇందులో పదకొండు మంది ట్రస్టీలు ఉంటారని, రాజ్యాంగ నిబంధన ప్రకారం రిజర్వేషన్లను అమలు చేస్తామన్నారు.





# చాగొల్లు గ్రామాన్ని అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాగొల్లు గ్రామంలో వడియ రాజుల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపంను కందుకూరు శాస నసభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామ స్తులు,పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులందరూ కలిసి సొంత నిధులతో కళ్యాణ మండపం నిర్మించుకోవడం శుభ పరిణామమని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బందిగా ఉన్నా ఎలక్షన్లో చెప్పిన మేనిఫెస్టోను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను పూర్తి చేస్తున్నారన్నారు. రామపట్నం పోర్టు పూర్తయితే పారిశ్రామికంగా అభివృద్ధి చెంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. గ్రామస్తులందరూ కలిసి సొంత నిధులతో కళ్యాణ మండపం నిర్మించుకోవటం శుభపరిణామమని తెలిపారు. ప్రభుత్వం ప్రతి గ్రామం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తుందని చాగొల్లు గ్రామానికి రోడ్ల నిర్మాణానికి గతంలో 30 లక్షలు మంజూరు చేసామని మరల సిమెంట్ రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు అవుతాయని, గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, మంచి మెజార్టీ ఇచ్చిన గ్రామానికి ఎప్పుడు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాసులు, వర్ధినేని శ్రీనివాసులు, కడియాల సుబ్బారావు, రావి మహేష్, వల్లూరి కొండపనాయుడు, కారసాల అంకమ నాయుడు, గుంజి వెంకటరమణమ్మ, కుంచాల శ్రీనివా సులు,తన్నీరు వెంకటరమణయ్య, ఉప్పుటూరి అంకా రావు,గుంజి సుబ్బారావు,తన్నీరు శ్రీనివాసులు,ఉప్పు టూరి వెంకటేశ్వర్లు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బర్లీ పొగాకు రైతులకు అండగా ప్రభుత్వం



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని జవహర్ నగర్‌లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. అంతకుముందు మార్కాపురం మండలంలోని వైట్ బర్లి పండించే రైతు సోదరులు ఎమ్మెల్యేకి విన్నవించుకుంటూ వచ్చే సంవత్సరంనకు గాను పొగాకును కొనుగోలు చేసే ముఖ్యమైన కంపెనీ అయినటువంటి ఐటీసీ కంపెనీ పొగాకు కొనుగోలుకు ఇండెంట్ ఇవ్వలేదని తద్వారా ఈ ప్రాంతంలో పొగాకు రైతులు వైట్ బర్లి పొగాకుసాగును చేపట్టవద్దని కోరారని రైతులు తెలియజేశారు. వెంటనే స్పందించిన శాసనసభ్యులు వారు ఐటిసి కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి పొగాకు కొనుగోలు చేసేందుకు ఐటీసీ కంపెనీ వారిని ఒప్పించారు. ప్రతి సంవత్సరం పదివేల క్వింటాళ్ల వైట్ బర్లి పొగాకు కొనే ఐటీసీ కంపెనీతో చర్చలు జరిపి మార్కాపురం నియోజకవర్గంలో సుమారు 12 వేల క్వింటాళ్ల పొగాకు కొనుగోలు చేసేందుకు కంపెనీ ప్రతినిధులను ఒప్పించారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి ఆయా విషయాలను రైతులకు మరి మీడియా ప్రతినిధులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వ్యాపారులు సఖ్యతతో ఉండి ఉభయ కుశలోపరిగా ఒకరికి ఒకరు సహకరించుకోవాలని అన్నారు.

# నేటి నుంచి 36వ అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ పోటీలు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల వేదికగా శనివారం నుండి మూడు రోజులపాటు 36వ అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ సెలక్షన్ పోటీలు జరగను న్నాయని బాపట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ వెంకట్ రెడ్డి తెలిపారు. సందర్భంగా సెలక్షన్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను క్రీడమైనదానంలో పూర్తి చేశారు. అథ్లెటిక్స్ మీట్ ఎమ్మెల్యే మాలకొండయ్య సహకారంతో నిర్వహిస్తు న్నామన్నారు. విద్యార్థులు భోజన వసతి, క్రీడా సామాగ్రి అందించేందుకు యువ నాయకులు మద్దులూరి మహేంద్ర ముందుకొచ్చి సహకారం అందించారని తెలియజే శారు. సుమారు 2000 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారని అంతర్జాతీయ స్థాయిలో క్రీడలలో రాణించేందుకు ఇటువంటి అథ్లెటిక్స్ మీట్‌లు క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. 50 ఏళ్ల తర్వాత తొలిసారిగా చీరాలలో ఈ మీట్ నిర్వహించడం ద్వారా ఎంతోమంది క్రీడాకారులను వెలిగితే అవకాశం ఉందని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు స్వామిరెడ్డి, అరుణకుమార్, అనంతపూర్, గోపి, రాజు టీడీపీ నిర్వహణ నాయకులు మరక చంద్ర, పులి హరికృష్ణ, బాలాజీ, తేజ తదితరులు పాల్గొన్నారు.



## 15వ రోజు శ్రావణమాస పూజలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో శ్రావణమాసం 15వ రోజు శుక్రవారం అద్దేపల్లి వాస్తవ్యులు బొలిశెట్టి సునీల్ కుమార్-శ్రీలక్ష్మి గృహములో శుక్ర వారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహ కురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మ వారి అర్చన,పాదారవింద శతకము మరియు సత్సంగము నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ శ్రావణమాసంలో పూర్ణిమ ముందు వచ్చు శుక్రవారం చాలా విశేషమైనదని. ఆ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు ముత్తయిదవులందరూ తప్పనిసరిగా వారి గృహాల్లో పూజలు చేసుకుంటారని తెలిపారు. ఈ వ్రత విశేషము సాక్షాత్ పరమేశ్వరుడే జగన్మాత అయిన పార్వతీదేవికి తెలియజేస్తాడు. పూర్వం విదర్భరాజ్యమున కుండిన నగరమును ఒక పురము కలదు. చారుమతి అను ఒక సాధ్వి కలదనితెలిపారు. ఆమె సద్గుణాలకు ఆనందించి ఆదిలక్ష్మి స్వప్నమున ప్రత్యక్షమైంది. రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతము చేయుము నీవు కోరిన కోరికలు తీర్చేదనని చెప్పి మాయమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు స్వరూప, మాటూరు గృహలక్ష్మి,మద్దుల నలిని,ఎండురి సూర్యప్రభ,దర్శి శశికళ,బొలిశెట్టి సీతా మాలక్ష్మి, బూర్లె హేమ పద్మ,బి మహాలక్ష్మి, బూర్లె లలిత, మానేపల్లి శైలజ,కమిటీ సభ్యుల,భక్తులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలి: ఎమ్మెల్యే కందుల







మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో శుక్రవారం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. మొదటిగా పట్టణంలో పెదనాగులవరం రోడ్‌లోని 37 లక్షలతో చేపట్టిన కొచ్చర్లకోట కాలువ పూడికతీత పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పెద్ద నాగులవరం రోడ్‌లోని బాలికల ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో ముచ్చటిస్తూ పలు ప్రశ్నలు స్పందించి వారి ప్రతి భను గుర్తించారు. అనంతరం స్కూల్ స్టాప్ కొన్ని ప్రతిపాదనలను శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకు వెళ్లారు. అనంతరం మార్కాపురం పట్టణంలోని శుభం ఫంక్షన్ హాల్‌లో జరిగిన మార్కాపురం పట్టణ మాస్టర్ ప్లాన్‌పై మేధావులు, అధికారులు, పుర ప్రముఖులతో చర్చించారు. ఈ సమావేశంలో అధికారులు పవరు పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వచ్చే 20 ఏళ్లలో మార్కాపురం పట్టణం ఏరకంగా ఉండబోతుందో అందరికీ వివరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ గతంలో 2002 సంవత్సరంలో మాస్టర్ ప్లాన్ తయారు చేశారని అనంతరం తిరిగి 23 సంవత్సరాలు తర్వాత ఇప్పుడు మార్కాపురం మాస్టర్ ప్లాన్ పై సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. ఎవరికైనా మాస్టర్ ప్లాన్‌పై అభ్యంతరాలు ఉంటే అధికారులకు అర్జీల రూపంలో అందజేయవచ్చుని అన్నారు.



## అమ్మవారికి సారె సమర్పణ

**– భక్తిపారవశ్యంతో పూజలు చేసిన వందల మంది మహిళలు**

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆషాఢ మాసం పురస్కరించుకొని పట్టణంలోని చీలురోడ్‌లో వేంచేసిన కనకదుర్గ అమ్మవారికి వందలాది మంది మహిళలు శుక్రవారం సారె కార్యక్రమం నిర్వహించారు. మహిళలు శోభ యాత్ర నిర్వహిస్తూ భక్తి పారవశ్యంతో కోలాటం, భజనలు చేస్తూ ఆలయం వద్దకు చేరుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆషాఢం సారెగా పట్టు వస్త్రాలను ఆలయ అర్చకులకు అందచేశారు. బాపట్ల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ఆకాంక్షించారు. బాపట్ల జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వరలక్ష్మి వ్రతం పూజల్లో ముత్యాల భారతినారాయణరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శ్రావణమాసం శుక్రవారం వరలక్ష్మీవ్రతం పూజల సందర్భంగా శుక్రవారం మండలంలోని అయ్యలూరివారిపల్లె పంచాయతీ సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి దంపతులు తమనివాసంలో లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముత్యాల భారతినారాయణరెడ్డి దంపతులు వరలక్ష్మిదేవిని విశేష అలంకరణ చేసి వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రావణ వరలక్ష్మి వ్రతం పూజలను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేదపండితులు భారతినారాయణరెడ్డి దంపతులను కుటుంబసభ్యులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల భారతి నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు, పలువురు బంధుమిత్రులు, అభిమానులు పాల్గొన్నారు.





## బాలా త్రిపురసుందరీ దేవి అమ్మవారికి పూజలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: దేవతాకాలంలో రాక్షసులైన తారకాసురుడు మహిషాసురుడు లాంటి రాక్షసులను సంహరించిన సుప్రసిద్ధ క్షేత్రమైన త్రిపురాంతకంలో స్వయంభూగావెలసిన శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారిని శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం అధిక సంఖ్యలో వచ్చి భక్తి ప్రభృతులతో పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అనే నానుడికి పురాతనము నుండి కూడా శ్రావణమాసం వచ్చిందంటే భక్తి శ్రద్ధలతో మహిళలు ఉపవాసాలతో అమ్మవారికి పసుపు, కుంకుమలు, పూలు, చీర, గాజులు, నిమ్మకాయ దండలు సమర్పించి ప్రత్యేక కుంకుమార్చన చేసి పొంగళ్ళు చెల్లించి దర్శనం చేసుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని వచ్చిన భక్తులకు దేవస్థానం ప్రధాన అర్చకులు ధూపాటిపాలంక ప్రసాద్ శర్మ తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. శ్రావణ మాసంలో శుక్రవారం రోజునే వరలక్ష్మి వ్రతం చేసుకునేందుకు ఎంతో మేలు జరుగుతు ందని ప్రగాఢమైన నమ్మకంతో విశ్వాసంతో భక్తులు అధిక సంఖ్యలో శుక్రవారం దర్శించుకో వడం వచ్చిన భక్తులకు కొందరు ప్రసాదాలు నైవేద్యం, దద్దోజనం, పులిహోర ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయ సహకారాలు అందించారు.



## గంగమ్మ తల్లి తిరునాళ్ల గోడపత్రిక ఆవిష్కరణ

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి 16వ వార్షిక శ్రావణ మాస పసుపు కుంకుమ తిరుణాల మహోత్సవ గోడపత్రికను, శ్రావణ మాస వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం మహిళా భక్తబృందం ఘనంగా ఆవిష్కరించింది. ఆలయ కార్యనిర్వాహక అన్నదాన సేవకులు జాజుల గురవమ్మ మాట్లాడుతూ తల్లి అమ్మవారు కోరిన కోరికలను కొంగుబంగారంగా తీర్చే అద్భుత దైవం అన్నారు. ఆదివారం జరిగే అమ్మవారి తిరునాళ్ల ప్రధానోత్సవానికి భక్తులు తరలివచ్చి అమ్మవారి కరుణాభిక్షలు పొందాలన్నారు. ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్త బృందం, ఆలయ అన్నదాన కమిటీ, సత్రం కమిటీ, ఉత్సవ కమిటీ, తిరుణాల మహోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో పార్థసారథి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, నీటి సంఘం చైర్మన్ దొనపాటి మోహనరెడ్డి, హైమావతి దంపతుల కుమారుని వివాహ వేడుకల్లో కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, పలువురు స్థానిక నాయకులు పాల్గొని కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## కూటమికి ఓటు వేసి ప్రజలు మోసపోయారు

**- కరణం వెంకటేష్**




చీరాల, మేజర్‌న్యూస్: బాబు షూరిటీ – మోసం గ్యారంటీ, రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చీరాల మండలం రామకృష్ణాపురం పంచాయతీలో ప్రజలతో చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు మాట్లాడారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. మోసపూరిత మాటలతో అధికారం చేపట్టిన కూటమి నాయకులకు 2029లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు ఈ కార్యక్రమంలో గవిని శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు బక్కా అద్దంకి రెడ్డి, గోలి నాగరాజు, తుమ్మా కోదండ రాముడు, దివి జయరాం, మండా గిరీష్, అందే సుబ్బారాయుడు, మాగం శ్రీనివాసరావు, బందారు శ్రీనివాసరావు, మెరుగు జస్సన్, దాసరి సుధ, ఆలూరి వెంకటేశ్వర్లు, జంగిలి రాంబాబు, బక్క కుమార్, అసాది అంకాల రెడ్డి, బొడ్డు సుబ్బారావు, పర్వతం శ్రీనివాసరావు, సాధు రాఘవ, పసుపులేటి కోటయ్య, షేక్ మస్తాన్, కావూరి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూకు చెక్ పెట్టేందుకు యంత్రాంగం సిద్ధం: కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**

జిల్లాలో సీజనల్ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో బాపట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. శుక్రవారం జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నిర్వహణ చర్యలను సమీక్షించారు. ఇప్పటివరకు జిల్లాలో 18 డెంగ్యూకేసులు నమోదయ్యాయని తెలిపారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటోందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ఫాగ్గింగ్ తప్పనిసరిగా నిర్వహించాలని, వారంలో ఒక రోజు డ్రై డే గా పాటించి నీటి నిల్వలను తొలగించాలన్నారు. ఫీవర్ సర్వేలు నిరంతరంగా కొనసాగించాలన్నారు. వాటర్ ట్యాంకుల్లో గాంబూషియా చేపలు వదలడం ద్వారా దోమల వృద్ధిని నియంత్రించవచ్చని చెప్పారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు, ఐవి ఫ్లూయిడ్లు, మంచాలు ముందస్తుగా సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆర్.ఎం.పి లు ప్రాథమిక చికిత్సకే పరిమితమవ్వాలని హెచ్చరించారు. సంక్షేమ హాస్టళ్లలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్య బాధ్యత వార్డెన్లపై ఉండాలని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది ప్రతి డెంగ్యూకేసును ఖచ్చితంగా నివేదించాలని, సమయానికి సమాచారం అందితే మెరుగైన చికిత్స



కల్పించగలమన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించాలని సూచించారు. తాగే నీటికి మూతలు వేయాలని, ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని కోరారు. ప్రజల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందన్న హామీ ఇచ్చారు. సెలవు దినాలలోను అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పంచా యతీల్లో పారిశుధ్యం పై మానిటరింగ్ పెంచాలని డీపీఓను, హాట్‌స్పాట్ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని డీఎంహెచ్ఓకు సూచించారు. తాగే నీటి ట్యాంకుల శుభ్రతపై చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు, పాఠశాలల్లో డెంగ్యూ పై అవగాహన తరగతులు నిర్వహించాలంటూ విద్యాశాఖను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. అన్నంతరాజు, జిల్లా వ్యవసాయా ధికారి సుబ్రహ్మణ్యం, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## నకిలీ వార్తలు, తప్పుడు సమాచారాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలేవి

(మొదటిపేజీ తరువాయి)

అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయక మంత్రి డా. యల్. మురుగన్ వివరణ ఇచ్చారు. తప్పుడు సమాచార వెబ్ సైట్ల వలన సామాజిక నిర్మాణం దెబ్బతినే అవకాశం వున్నదని, దేశ సార్వభౌమాధికారం, రక్షణ, సమగ్రత, రాష్ట్ర, ప్రజా శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని అలాంటి వెబ్ సైట్లను అడ్డుకోడానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 2000 ను ప్రభుత్వం జారీచేసిందని తెలిపారు. కేంద్రానికి సంబంధించి వచ్చే నకిలీ వార్తలను అడ్డుకోడానికి కేంద్ర సమాచార, ప్రసార శాఖ వాస్తవ తనిఖీ యూనిటును 2019 నెలకోల్పిందని, నకిలీ వార్తల యదార్ధతను యూనిటు పరిశీలించి, యదార్ధాన్ని తన సామాజిక మాధ్యమ వేదికలలో ఉంచుతుందని తెలిపారు. యదార్ధ సేకరణకు ప్రైవేటు తనిఖీ యూనిట్లను ప్రభుత్వం ఏర్పాటుచేయలేదని, తప్పుడు సమాచారాల పరిష్కరణకు ఇతర చట్టపర నిభందనలు ఏర్పాటు చేసిందని తెలిపారు. వార్తా పత్రికలు, టెలివిజన్, డిజిటల్ మాధ్యమాలు జర్నలిస్టిక్ ప్రవర్తన నిభందనలకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, కేబుల్ టెలివిషన్ నెట్ వర్క్ రెగ్గులేషన్ చట్టం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూల్స్ క్రింద రూపొందించిన నిభందనలకు తప్పక కట్టుబడివుండాలని నిభందనలను అతిక్రమించిన వాటిపై విచారణ జరిపి తగు చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## ప్రభుత్వాసుపత్రిలో కార్పొరేట్ వైద్యం

(మొదటిపేజీ తరువాయి)

ఆసుపత్రుల్లో కావాల్సిన పరికరాలు ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పేదలు వైద్యం కోసం ఆర్థికంగా చితికి పోకూడదనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని, అందుకనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు.

## సీఎం చంద్రబాబు, దామచర్ల చిత్రపటాలకు పాలాభిషేకం



ఒంగోలు, మేజర్న్యూస్:ఒంగోలు నగరంలో నాయిబ్రాహ్మణుల ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడుకి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు చిత్ర పటాలకు శుక్రవారం ఒంగోలు పార్టీ కార్యాలయంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల్ని ఆదుకున్న ఘనత అప్పటికి ఇప్పటికీ ఒక చంద్రబాబునాయుడుకే చెందుతుందని గతంలో కూడా ఆదరణ పథకం ద్వారా నాయి బ్రాహ్మణ ఆదుకున్నారు. తర్వాత 150 యూనిట్లు ఉచిత విద్యుత్తు బార్బర్ కేటాయించడం జరిగింది. మరలా 50 యూనిట్లు పెంచుతూ 200 యూనిట్లు చేసి నాయి బ్రాహ్మణ ఆదుకోవడం జరిగింది. ఇందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు స్థానిక దామచర్ల జనార్దన్ రావుకి ఒంగోలు నియోజకవర్గం నాయి బ్రాహ్మణులుగా మీకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కార్పొరేషన్ డైరెక్టర్ నిడమానూరి రమేష్, పెళ్లూరి చిన్న వెంకటేశ్వర్లు, పిలుట్ల సుధాకర్ రావు, అన్నవరపు వెంకటరావు, కొణిజెటి రామకృష్ణ, గుంటూరు సారధి, నిడమానూరి యలమందరావు, బూసరపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో డాక్టర్ లలిత్ సాగర్

దర్శి, మేజర్న్యూస్: పట్టణంలోని సందువారిపాలెంకి చెందిన తాండవ, సందు వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులు రాయడు - అనూష యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆశీర్వదించారు. డాక్టర్ లలిత్తో పాటు మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు పుల్లలుచెరువు చిన్న, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షలు యాదగిరి వాసు, నాయకలు కర్ణ శ్రీను, సందువారిపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# అనధికార లే అవుట్లకు రాజమార్గం

(మొదటిపేజీ తరువాయి)



చేసుకునేందుకు ఎల్ఆర్ఎస్ స్కీమ్ చక్కని పరిష్కారం చూపెడుతోంది. 26.07.2025 నుండి 24.10.2025 వరకు ఎల్ఆర్ఎస్ స్కీమ్ అందుబాటులో ఉండనుంది. ఆన్లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించింది. ఈ అవకాశాన్ని అనధికార లే అవుట్ యజమానులు, ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని, సమస్యలను పరిష్కరించుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు తెలియజేశారు.

### దరఖాస్తు ఆర్హతలు

1.తేదీ 30.06.2025లోపు రిజిస్ట్రేషన్ పొందినటువంటి ప్లాటు. (రిజిస్టర్ వాల్యూలో 50 శాతం కాని రూ 10,000 అడ్వాన్స్ ఆన్లైన్లో చెల్లించవలను)

2.ఎల్.ఆర్.ఎస్ స్కీమ్ ప్రారంభం తేదీ 26.07.2025 నుండి 24.10.2025 వరకు ప్లాటు యజమానుదారులు ఆన్లైన్ వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలి

3. సైట్ ప్లాన్, లే - అవుట్ స్కెచ్ తొటి రిజిస్టరు డాక్కుమెంట్లు ఈ.సి ఇండిమినిటి బాండ్లు తదితర పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి

4. ఎంతో కాలం నుండి పరిష్కారం పొందని ప్లాటులను క్రమబద్దీకరించుకొనుటకు ఇది సువర్ణవకాశం

### ప్రయోజనాలు

1.భవన నిర్మాణ అనుమతులు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా సులభతరం చేయబడతాయి

2.ప్లాటు యజమానుదారుల నుండి 14 శాతం ఓపెన్ స్పేస్ ఛార్జీలు, బెటర్మెంట్ ఛార్జీలును చెల్లించవల్సిన అవసరం లేదు

3.మౌళిక వసతులైన సిమెంట్ రోడ్డు, సైడ్ డ్రైయిన్స్, వీధి దీపాలను పురపాలక సంఘ ద్వారా సమకూర్చబడుతాయి

4. అనధికార లే-అవుట్ నందు క్రమ విక్రయ చేసుకున్న ప్లాటులుశ్రీన ఈ పథకం నందు క్రమబద్ధీకరించుకుంటే సదరు ప్లాటులకు బ్యాంకువారి నుండి సులభ రుణ సదుపాయం చేకూరుతుంది

### ఎన్నో ప్రయోజనాలు

1.చట్టబద్ద గుర్తింపు కలిగి భవిష్యత్తులో సమస్యలు ఉండవు

2.భవన నిర్మాణ అనుమతులు పొందడం సులభం

3.ఆస్తి విలువ పెరుగుతుంది, భద్రత లభిస్తుంది

4.బ్యాంకుల ద్వారా రుణాలు పొందడం, విక్రయ మార్పిడి చేసుకోవడం సులభం

5.ప్రభుత్వం ద్వారా రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి మౌళిక వసతులు అభివృద్ధి చేసే అవకాశం

### నష్టాలు

1.ప్లాటు చట్టబద్ధం కానందున భవన అనుమతి ఇవ్వబడదు

2.బ్యాంకుల ద్వారా రుణాలు, విక్రయ మార్పిడి చేసుకోవడం వంటి అంశాలు సమస్యాత్మకంగా మారుతాయి

3.ఆస్తి విలువ తగ్గుతుంది, భవిష్యత్తుల ప్రభుత్వ చర్యలు ఎదుర్కోవల్సి వస్తుంది

4.ప్రభుత్వం నుండి మౌలిక వసతులు పొందలేరు

5.ఆస్తి తగాదాలు, లీగంల్ ఇష్యూలు వచ్చే అవకాశం ఉంటుంది

### 'ఎల్ఆర్ఎస్' స్కీమ్ను సద్వినియోగం చేసుకోవాలి : కమిషనర్ కె.వెంకటేశ్వరరావు

అధికార లే- అవుట్స్, ప్లాట్ల యజమానులకు 'ఎల్.ఆర్.ఎస్ స్కీమ్'తో ప్రభుత్వం చక్కని అవకాశం కల్పించిందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలియజేశారు. 26.07.2025 నుండి 24.10.2025 వరకు ఈ స్కీమ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎంతో కాలం నుండి పరిష్కారం పొందని ప్లాట్లకు క్రమబద్ధీకరించుకొనుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. నగర పరిధిలో 374 అనధికార లే అవుట్ను గుర్తించినట్లు తెలియజేశారు. వీరంతా లే అవుట్లను రెగ్యులరైజేషన్ చేసుకుంటే మున్సిపాటికి రూ 10 కోట్లు ఆదాయం వస్తుందని తెలిపారు. స్కీమ్ నిమనిబంధనలు ప్రకారం ఆన్లైన్ ధరఖాస్తు చేసుకొని మీ లేఅవుట్లకు ప్రభుత్వం పరంగా రాజమార్గం పొందలని సూచించారు. ఒంగోలు నగర పరిధిలో ఈ స్కీమ్పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు.

ఏమైన సందేహాలు, సలహాలు కోసం నగర పాలక సంస్థలో హెల్ప్డెస్క్ : 9494178304 నంబరు అందుబాటులో ఉంటుందని కమిషనర్ వెంకటేశ్వరరావు తెలియజేశారు.

## శ్రావణ శుద్ధపౌర్ణమి గిరి ప్రదక్షిణలో శివ, కేశవ నామాలతో మార్మోగిన ఒంగోలు పురవీధులు



ఒంగోలు, మేజర్న్యూస్: శ్రావణమాసం పౌర్ణమి తిథి రోజున స్కందగిరి శ్రీగిరి గిరి ప్రదక్షిణ సేవా కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ అలివేలు మంగ, పద్మావతి దేవేరుల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దివ్య రథముపై, శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ మహాలక్ష్మి దేవిని ప్రత్యేక పల్లకిపై పుష్పాలతో ఎంతో చక్కగా అలంకరించి ముందుగా గోశాలలో గోపూజ నిర్వహించి శ్రీ స్వామివార్లకు అష్టోత్తర పూజ గావించిన పిదప భక్తులు భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణకు బయలుదేరి గోవింద నామాలు, విష్ణు నామాలు, శివాష్టకం, లలితా సహస్రనామాలతో కోర్టు సెంటర్, పెద్ద శివాలయం సెంటర్, శర్మ కాలేజ్ సెంటర్, గద్దలగుంట నగరంలోని పురవీధులలో అన్ని దేవాలయాలు సందర్శించి కొండమీద శ్రీగిరి స్కందగిరి కొండపైకి చేరుకొని స్వామి వార్లను దర్శించుకుని పురోహితులు భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్కందగిరి శ్రీగిరి గిరి ప్రదక్షిణ సేవా కమిటీ నిర్వాహకులు బొమ్మిరెడ్డి రాఘవరెడ్డి మాట్లాడుతూ ఈ గిరి ప్రదక్షిణకు వందలాది మహిళాభక్తులు వచ్చి గోవింద నామాలతో గిరి ప్రదక్షి ణ చేశారని ఇలా మహిళలు ఎక్కువమంది పాల్గొని, అడుగడుగునా పుర ప్రజలు శ్రీస్వామివారికి హారతులతో నిరాజనాలు పలికిన తీరును చూసిన నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. పౌర్ణమి గిరి ప్రదక్షిణ సేవకులు దేసు కృష్ణారావు గోవింద నామాలు, యోగ గోపాల్ రెడ్డి క్రమశిక్షణ విధానం ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం స్కందగిరి లో భక్తితో హరినామ స్మరణ చేసి గిరిప్రదక్షిణ చేసిన ముగ్గులు మహిళలకు లక్కీ డిప్ ద్వారా పసుపు, కుంకుమలు, వస్త్రములు అందజేసి, పురోహితులచే వేద ఆశీర్వచనం చేయించి వారిని సంతోషపరిచిన అనంతరం తీర్థప్రసాదాలతో కార్యక్రమం ముగిసినది.

## మొదటి ఏడాది విద్యార్థులకు పూర్వ విద్యార్థుల అతిథి ఉపన్యాసం



ఒంగోలు, మేజర్న్యూస్: నగరంలోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చేరిన విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్సు నిర్వహిస్తున్నారు. ఆకార్యక్రమంలో భాగంగా క్విస్ కళాశాలలో చదివి, ఇప్పుడు ఉన్నతస్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు మొదటి ఏడాది విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తమ అనుభవాలను పంచుకున్నారు. క్విస్ కళాశాలలో మెకానికల్ 2011 - 2015 బ్యాచ్కు చెందిన ఎస్. జయంత్ బాబు ప్రస్తుతం సర్వీస్ నౌ అనే కంపెనీలో ఉన్నత స్థానంలో ఉన్నారు. జయంత్ తన అనుభవాలను ప్రస్తుత విద్యార్థులతో పంచుకున్నారు. ప్రస్తుతం అవకాశాలు ఎలా ఉన్నాయి? టెక్నాలజీలో వచ్చిన మార్పులు ఏంటి? తదితర విషయాలపై జయంత్ అవగాహన కల్పించారు. క్విస్లో చదివిన పూర్వ విద్యార్థులు ఎంతోమంది ఉన్నతస్థానాల్లో ఉన్నారని, ఇక్కడి ఉపాధ్యాయులు, మేనేజ్మెంట్ సహకారంతోనే అది సాధ్యం అయ్యిందని అన్నారు. అప్పటికి ఇప్పటికి కళాశాలలో అద్భుతమైన మార్పులు వచ్చాయని, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ తదితర అంశాల్లో చాలా మార్పులు జరిగాయని, ఐడియా ల్యాబ్ లాంటివి విద్యార్థులకు చాలా ఉపయోగపడతా యని, వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థుల మధ్య కమ్యూనికేషన్ పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని జయంత్ బాబు చెప్పారు. కళాశాల మొత్తం తిరిగి చూసిన జయంత్ బాబు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల దేశంలో ఉత్తమ కళాశాలల్లో ఒకటిగా ఉండటం ఆనందంగా ఉందని, అలాంటి కళాశాలను ఎన్నుకున్నందుకు మొదటి ఏడాది విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ అవకాశం ఇచ్చిన విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఉత్తమమైన విద్యను అందిస్తుంది ఎంతోమందిని తీర్చిదిద్దుతున్నారని ఆయన ధన్యవాదాలు తెలిపారు. పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి కళాశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం జయంత్ బాబును కశాళావ ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు సన్మానించారు.

# సిపిఐ బస్ జాతను జయప్రదం చేయండి: గురునాథం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: 28వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని ఈనెల 9 తేదీ వై.పాలెం నియోజకవర్గంలో జరుగు బస్ జాతను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి గురునాథం పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రకటనలో తెలియజేశారు. సీపీఐ కార్యాలయంలో సీపీఐ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ఈనెల 20 నుండి రాష్ట్ర మహా సభలను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా జిల్లా ప్రజలను చైతన్యం చేసేందుకు బస్సు జాత ఏర్పాటు చేయడం జరిగింది. ఈ జాత యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పెద్దరవీడు నుండి మొదలై దోర్నాల, ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకంలో ముగుస్తుంది. ఈ జాతలో కళా జాతకం బృందం ద్వారా అవగా హన కల్పిస్తూ నియోజకవర్గంలో విస్తృత ప్రచారం జరుగుతుంది. ఈ జాతలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. రాష్ట్ర మహా సభలలో జిల్లా అభివృద్ధికి అవసరమైన పలు అంశాలపై చర్చించటం జరుగుతుంది. జిల్లాకు సంబందించిన వెలుగొండ ప్రాజెక్టుకు 4 వేల కోట్లు నిధులు కేటాయించి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా సాగు, తాగు నీరు అందించాలన్నారు. దొనకొండను పారిశ్రామిక కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు. మార్కాపురంను నూతన జిల్లాగా చేసి పచ్చిమ ప్రకాశం అభివృద్ధికి సహకరించాలని కోరారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ద్వారా చిన్న కండ్లేరు వరకు టి 5 కాలువకు నిధులు కేటాయించి పనులు చేపట్టాలని, ముట్టుకుల సమ్మె స్టోరేజ్ నుండి అన్ని గ్రామాలకు నీరు అందేలా చర్యలు చేపట్టాలని, పుల్లలచెరువు మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలని, మండల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు కొరత భర్తీ చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండ గట్టేలా చర్యలు తీసుకోవడానికి పలు అభివృద్ధి కార్య క్రమాలపై తీర్మానం చేయడం జరుగుతుంది అన్నారు.



## బాధితులకు అండగా సీఎం సహాయనిధి

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 33 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి సంక్షేమ నిధి నుండి సుమారు 40లక్షలు చెక్కులను ఎమ్మెల్యే ఆదేశాలతో మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు లబ్ధిదారులకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని అన్నారు. బాధితులకు కొండంతండగా ఉన్న ఈ భరోసా చెక్కులను తమ చేతుల గుండా అందజేయడం చాలా సంతోషంగా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, తెలుగుదేశం పార్టీ స్టేట్ బీసీ సెల్ సెక్రెటరీ నాసిక వీరభద్ర, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, పిక్కి నారాయణ, జంగిలి రాముడు, శరత్, వల్లెపు వేణు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఈ నెల 15వ తేది నుండి స్త్రీ శక్తి పథకం కింద ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టనున్నారు. ఈ పథకానికి మహిళలు ప్రభుత్వం ధ్రువీకరించిన ఆధార్ కార్డు లేదా ఓటర్ కార్డు తప్పనిసరిగా చూపిస్తూ ప్రయాణం చేయవచ్చు. మహిళలకి జీరో టికెట్ ద్వారా రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించవచ్చు. అలాగే ఎక్కడి నుంచి ఎక్కడిదాకా వెళుతున్నారుతోపాటు ఎంత దూరం ఎంత డబ్బు ఆదా అవుతుంది అనేది కూడా టికెట్ వెనకాల చూపించ బడుతుంది. అలాగే మార్కాపురం నుంచి ఆర్డినరీ బస్సులు 54, ఎక్స్ప్రెస్‌లు 27 బస్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పై అధికారుల ఆదేశాల మేరకు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో టాయిలెట్స్ మంచినీరు ఫ్యాన్లు టేబుల్స్ ఇప్పుడు ఉన్న వాటికంటే కూడా పెంచబోతున్నామని మార్కాపురం ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ నరసింహులు తెలిపారు.

## ప్రతిపక్షంగా కూడా విఫలమైన ఏకైక పార్టీ వైసిపి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడే దమ్ము వైసిపి నాయకులకు ఉందా, బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే పేరుతో వైసిపి నాయకులు ఆడుతున్న డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరుని అసలు ప్రతిపక్షంగా కూడా విఫలమైన ఏకైక పార్టీ వైసీపీ అని బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ అన్నారు. ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని అభివృద్ధి అనేదే లేకుండా చేసిన దుర్మార్గపు పాలన జగన్ ది అని, సంవత్సరానికి ఒకసారి పార్టీ మారే వ్యక్తులు ఎవరో బాపట్ల ప్రజల మొత్తానికి తెలుసు అని ఎవరిని తిరిగి ప్రజలు మరలా ఎన్నుకుంటారే కాలమే నిర్ణయించిద్దని గతంలో తనని విమర్శించిన వారిని పక్కన పెట్టుకొని, మాజీ ఎమ్మెల్యే రఘుపతి చేస్తున్న చీప్ పాలిటిక్స్ హాస్యాస్పదంగా ఉన్నాయని, 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఎవరు ఏమి చేశారో అందరికీ తెలుసు అని, ఏదో మభ్యపెట్టి మాటలు చెబుతూ, తమ రాజకీయ మనగడ కోసం వైసిపి నాయకులు చేస్తున్న డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పార్టీలకతీతంగా పనిచేస్తున్న నాయకులపై బురద జల్లాలి అనుకుంటే ఈ సారి డిపాజిట్లు కూడా రావుని స్పష్టం చేశారు.



## ఘనంగా అంగాళ పరమేశ్వరి దేవస్థానంలో శ్రావణ మాస పూజలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టంగుటూరు రావూరి సోమయ్య నగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ అంగాళ పరమేశ్వరి దేవస్థానం నందు శ్రావణ మాస పూజ మహోత్సవాలను దేవాలయ నిర్వాహకులు టి.గౌతం చంద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి. ఈనెల 6వ తేదీ నుండి శుక్రవారం వరకు అంగాళ పరమేశ్వరి దేవి అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శుక్రవారం ఉదయం వరలక్ష్మీ వ్రతం పర్వదినం సందర్భంగా అష్టలక్ష్మి హోమం, రాజా శ్యామల దేవి హోమం, పూర్ణాహుతి, మహా మంత్ర పుష్పం, శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం శ్రీ అంగాళ పరమేశ్వరి అమ్మవారి మూలమూర్తికి విశేష హారతులను అందజేశారు. సాయంత్రం వరలక్ష్మి అమ్మవారికి విశేష అర్చన, ముత్తయిదువులచే సామూహిక వరలక్ష్మీ వ్రతాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మహిళలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైనారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణం లో ఏర్పడిన మార్పుల కారణంగా మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో విషజ్వరాలు సోకే అవకాశం ఉందని, ప్రజల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహనా కల్పించాలని డి ఆర్ డి ఏ మండల ప్రతేకాధికారి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రం భట్టిప్రోలు లో శుక్రవారం ఆయా ప్రాతాల్లో భట్టిప్రోలు, వెల్లటూరు వైద్యాధికారులు,సిబ్బంది విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. ఆశా కార్యకర్తల ద్వారా ఇంటింటికీ తిరిగి నిల్వ నీరు ఉన్న ప్రదేశాల్లో వాటిని తొలగింప చేసి ప్రజలకు అవగాహనా కల్పించారు. దోమల లార్వా ఉన్న ప్రాంతంలో హెబిట్ మందును చల్లించారు. దోమల లార్వా ను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ అశ్రద్ధ చూపకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు వైద్యురాలు మోహసీనా తాజ్, వెల్లటూరు వైద్యులు పవన్ చైతన్య, పంచాయతీ సెక్రటరీ నాయక్, వైద్య సిబ్బంది,ఆ ఎన్ ఎమ్ లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాలయాల బలోపేతానికి కృషి

### - ఎంఈవో 2 కేవీ శ్రీనివాసరావు



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ విద్యాలయాల బలోపేతానికి కృషి చేస్తానని ఎంఈవో – 2 కేవీ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఉదయం మండల విద్యావనరుల కేంద్రం వద్ద ఆయన బాధ్యతలు స్వీకరించారు. చీరాల ఉపవిద్యాధికారి డి. గంగాధర్ సమక్షంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాను గతంలో తిమ్మాయపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయలుగా పని చేసి సత్ఫలితాలు సాధించినట్లు చెప్పారు. ప్రభుత్వ విధానాలు బలంగా ఉన్నపుడే సామాన్యులకు విద్య అందుబాటులో ఉంటుందని నమ్ముతున్నట్లు చెప్పారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆయన్ను కలిసి అభినందనలు తెలిపారు.



## కన్యకాపరమేశ్వరి ఆలయంలో 108 మందితో కుంకుమ పూజ



అద్దంకి మేజర్‌న్యూస్: శ్రీ చక్ర సహిత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా మూడవ శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా అమ్మవారి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రతం కార్యక్రమము జరిగినది. ఉదయం విఘ్నేశ్వరుడి పూజ తదుపరి అమ్మవారి అభిషేకం, మండపారాధన తదుపరి హోమము అనంతరం అమ్మవారికి అలంకరణ, సాయంత్రం ఏడు గంటలకు 108 మంది మహిళలచే కుంకుమ పూజా కార్యక్రమం జరిగింది. తదుపరి భక్తులకు ప్రసాదము పంపిణీ కార్యక్రమం జరిగింది. దేవస్థానం పాలకవర్గ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## గర్నెపూడి భాస్కర్ సేవలు చిరస్మరణీయం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ఒకవైపు ఉద్యోగంలో నిబద్ధత, మరో వైపు సమాజ సేవలో అంకిత భావం. ఈ రెండు లక్షణాలను సమన్వయం చేసుకుని, సమాజానికి మార్గ దర్శకుడిగా నిలిచిన గర్నెపూడి భాస్కర్ సేవలు మరువలేనివని ప్రముఖ పాస్టర్ ధూపాటి జార్జి కొనియాడారు. శుక్రవారం పట్టణంలోని చైతన్యనగర్‌లో భాస్కర్ షష్టిపూర్తి వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బంధువులు, కుటుంబ సభ్యులు, సన్నితులు, శ్రేయోభిలాషులు ఆయనను పూలమాలలతో, శాలువాలతో సన్మానించారు. సమాజానికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ ఈ వేడుకలో వాతావరణం స్ఫూర్తిదాయకంగా మారింది. భాస్కర్ పోస్టల్ శాఖలో ఉద్యోగం చేస్తూనే సామాజిక సేవకు సమాన ప్రాధాన్యం ఇచ్చారు. అనాధలు, వృద్ధులు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడ్డారు. ఏకపక్ష లాభం కోసం కాదు, పరమార్థం కోసం జీవించడం ఆయన జీవిత మంత్రం. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. భాస్కర్ అందుకు సజీవ సాక్ష్యం అని అభినందించారు. కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రముఖులు, స్నేహితులు, సహచరులు పాల్గొని, అనుభవాలను పంచుకున్నారు. ఈ వేడుకలో ప్రార్థనలు నిర్వహించగా, అనంతరం భోజన విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యా యుడు ముటుకూరు శ్యాంరాజు, పాస్టర్లు ప్రేమ్ కుమార్, ఐజక్, ఏసేబు, నూనె విల్సన్, గర్నె పూడి సైమన్, నిరంజన్, దావీదు, ముటుకూరి సుబ్బారావు, ఆయన పెద్ద కుమారుడు ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గర్నెపూడి వినయ్ మాదిగ, చిన్న కుమారుడు గర్నెపూడి విలియం కేరి, కూతుర్లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: జూలై నెలలో ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేసినందుకు ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.500లు, రూ.400లు, రూ.300లు క్యాష్ బహుమతి అందించారు. అలాగే మిగతా వాళ్ళు కూడా ఇలాగే టార్గెట్స్ పూర్తి చేస్తూ క్యాష్ బహుమతి పొందాలని అలాగే ఆదాయాన్ని పెంచాలని మార్కాపురం ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ నరసింహులు కోరారు.

## వరలక్ష్మీ వ్రతం పూజలో గొట్టిపాటి లక్ష్మి దంపతులు



దర్శి, మేజర్‌న్యూస్: వరలక్ష్మి దేవి అనుగ్రహం అందరికీ అందాలని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. శుక్రవారం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ – డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు పూజలు నిర్వహించి కూటమి ప్రభుత్వంలో దర్శి ప్రాంతం అభివృద్ధి ప్రాంతంగా విరజి ల్లాలని ఆకాంక్షిస్తూ దేవుని కటాక్షం కోరారు. మహిళలకు ఎంతో పవిత్ర మైన వరలక్ష్మీ వ్రతం ఆ దేవి అను గ్రహం అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు, అమ్మవారి కృప కటాక్షాలు కలగాలని కోరుకుంటూ ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించారు.

## ధ్వజ స్థంభ ప్రతిష్టలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గుమ్ముళ్లపల్లె గ్రామంలో శ్రీ సీతారాముల వారి ఆలయ ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గ్రామ నాయకులు, గ్రామస్తులు మేళాతాళాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబు, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, స్థానిక నాయకులు గుండ్రేడ్డి రమణయ్య, వైజా కృష్ణారెడ్డి, కటారు కృష్ణ, మరియు టీడీపీ, జనసేన మండల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# 'సుపరిపాలనలో తొలి అడుగు'కు మంచి స్పందన



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి. ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు పెద్ద దోర్నాల మండలంలోని అయినా ముక్కుల ఎస్సీ పాలెం లోసుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటి గృహ సందర్శన చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించి వారికి ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలు గురించి వివరించారు. ఎక్కడికి వెళ్లిన కూడా ప్రజలు ఇది మా ప్రభుత్వం సుపరిపాలన అందించే మంచి ప్రభుత్వం వారి ఆశలు ఆకాంక్షలు తీర్చే ప్రభుత్వమని ప్రజల సంతోషంగా చెప్పుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో సంక్షేమం అంటే అన్ని పథకాలు ఆపేసి నాలుగు పథకాలు అమలు చేయడం కాదు. మా కూటమి ప్రభుత్వం సంక్షేమం ఇస్తూ అన్ని పథకాల అమలు చేయడం నాయకులు లక్ష్యమని. 3000 ఇస్తున్న పెన్షన్ పెద్ద ఎత్తున 4000 పెంచి ఇవ్వడం జరుగు తోందన్నారు. గత ప్రభుత్వం 45 లక్షల మందికి అమ్మఒడివేస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో 67 లక్షల మంది పిల్లలకు 10 వేల కోట్లు ఇవ్వడం జరిగింది. దీపం పథకం. అన్న క్యాంటీన్లు. ప్రారంభించామన్నారు. తాము బాధ్యతతో ప్రజల కోసం పనిచేస్తున్నామని, ఇంకా చేయవలసింది ఎంతో ఉందన్నారు. టిడిపి నాయకులు బూత్ కన్వీనర్ దర్శనం ఏసేబు, ఎలకపాటి మరియబాబు, దర్శనం నాగేశ్వరరావు, దర్శనం నాగార్జున, దర్శనం సామేలు, దర్శనం నాగయ్య, జడ శేఖర్, దర్శనం ఆదాం, దర్శనం వెంకటేశ్వర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా కుంకుమార్చనలు

శ్రావణ మాసం శుక్రవారం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో వరలక్ష్మి వ్రతము సందర్భంగా మహిళలతో సామూహిక కుంకుమార్చన అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు క్షేత్రంలో కొలువై వున్న సర్వ దేవతలకు విశేష పూజలు నిర్వహించారు. శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయ అర్చకులు హరి వెంకట కుమారా చార్యులు పూజాది కార్యక్రమం నిర్వహించారు.





# రైల్వేస్టేషన్‌లో విస్తృత తనిఖీలు

గంజాయి, మాదకద్రవ్యాల రవాణాపై పోలీసులు ఉక్కుపాదం







ఒంగోలు,మేజర్‌న్యూస్: గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా రాష్ట్రంలో చేపట్టిన చర్యల్లో భాగంగా శుక్రవారం జిల్లా పోలీసులు ఒంగోలు రైల్వే స్టేషన్‌లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం, ఆర్పీఎఫ్, జీఆర్పీ సిబ్బంది, మాదకద్రవ్యాలను గుర్తించే డాగ్ స్క్వాడ్‌తో కలిసి ఈ తనిఖీలు జరిగాయి. తనిఖీల్లో భాగంగా పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కేంద్రాలు తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులు మరియు ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా తనిఖీ చేశారు. పూరి ఎక్స్‌ప్రెస్‌లో మూడు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు అనుమానితుల వ్యక్తులను అదుపులోకి తీసుకొని తదుపరి దర్యాప్తు నిమిత్తం జిఆర్పి పోలీసులకు అప్పగించారు. ఆంధ్రప్రదేశ్‌ను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం ముఖ్య ఉద్దేశం. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266 కు తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు.

ఈ తనిఖీల్లో ఎస్సైలు ఆంజనేయులు, శ్రీకాంత్, మధుసూదన్‌రావు, చెంచయ్య, ఆర్పీఎఫ్, జీఆర్పీ అధికారులు, ఈగిల్ టీం, సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల కేంద్రంలో ఆర్డీవో ఆకస్మిక తనిఖీలు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం కేంద్రాన్ని ఆర్డీవో గ్లోరియా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిసరాల శుభ్రత, ఆహార నాణ్యత,విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై నేరుగా అడిగి తెలుసుకుంటున్నారు. వర్షాలు పడుతున్న నేపద్యంలో విద్యార్థులు ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు సంబంధిత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అందజేసే ఆహార విషయంలో ఏమాత్రం రాజీ పడకుండా కచ్చితంగా నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. విద్యార్థుల విషయంలో అలసత్వం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో హెచ్చరించారు. తనిఖీల్లో తహసిల్దార్ షలిమా, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు : గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగింటి ఆడపడుచులకు, అనునిత్యం ఆశీస్సులు కురిపించే అన్న చెల్లెళ్లకు దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ పండుగ అని అన్నారు. కుటుంబ బాంధవ్యాలకు అధిక ప్రాధాన్య మిచ్చే మన భారతీయులకు శ్రావణ పౌర్ణమి నాడు వచ్చే రాఖీ పండుగ ఒక ఆనందాల వేడుకని తెలిపారు. రక్షాబంధన్ స్ఫూర్తిగా సమాజంలోని ప్రతి ఆడపడుచుకు రక్షణగా నిలుద్దామని, ఆడపడుచుల గౌరవాన్ని కాపాడేందుకు మనమందరం సంకల్పిద్దామని రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు డాక్టర్ లక్ష్మీ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ రాజు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన ఇనుగంటి కిరణ్ కుమార్–సునీత కుమార్తె వర్షిత వివాహం సందర్భంగా ఎమ్మెల్యే వేగేసిన నరేంద్రవర్మ రాజు, జనసేన నాయకులు విన్నకోట సురేష్‌లు వేడుకకు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా నూతన దాంపత్య జీవితంలో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే వారిని ఆశీర్వదించారు.కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి: ఎస్సై



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామపంచాయతీలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన హనుమంతునిపాడు ఎస్సై కె.మాధవరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తుంటే తగిన సమాచారం పోలీసు సిబ్బందికి అందించాలని యువత మత్తు పానీయాలకు బానిసై చిన్న వయసులోనే ఆరోగ్యాన్ని భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని తల్లిదండ్రులు పిల్లలను పెంచే విషయంపై శ్రద్ధ వహించాలని అన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించడం వలన ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని తెలియజేశారు డ్రైవర్లు ప్రయాణికులు సమన్వయం పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. ఆటో డ్రైవర్లు నియమాలు పాటించక పోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ కూలీలు ఎక్కువమంది ఆటోలలో వెళ్లి ప్రమాదం బారన పడిన సంఘటనను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





## మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మన్నేటికోటలో త్రాగునీరు కొరకు మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేయుటకు శంకుస్థాపన చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ పులివర్తి బసవయ్య నాయుడు చేతుల మీదగా ఈ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ మన ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు చొరవతో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విపిఆర్ ట్రస్ట్ ద్వారా మిషనరీ ఇవ్వడం జరిగింది. మరికొంత నిధులు గ్రామపంచాయతీ 15 ఫైనాన్స్ నుండి ఏర్పాటు చేయుటకు తీర్మానించడం అయినది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిమ్మిరి వంశీకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## డాక్టర్ జగన్మోహన్‌రావు గుండెపోటుతో మృతి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడుకు చెందిన వైద్యులు డాక్టర్ నత్తల జగన్మోహన్ రావు (64) శుక్రవారం గుండెపో టుతో మృతి చెందారు. డాక్టర్ జగన్మో హన్రావుకు ఇరువురు కుమా రులు గలరు. ఆయన సతీ మణి సరళా దేవి కూడా వైద్యులుగా ఉన్నారు. ప్రభుత్వ వైద్యులుగా పనిచేసి రిటైర్డ్ అయ్యారు. డాక్టర్ జగన్మోహన్రావు అంత్యక్రియలు ఈనెల 9న ఒంగోలులోని గద్దల గుంట నందు ఉదయం 10 గంటలకు జరగనున్నది. జగన్‌మోహన్‌రావు మృతికి పలువురు నివాళులర్పించారు.



## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి శుక్రవారం నాడు డ్రై డే గా పాటించి మీ ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు సూచించారు. ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుని, పనికిరాని వస్తువులలో నీరు నిల్వ లేకుండా ఉంటే డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులకు కారణమైన దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయని ఆయన తెలియచేశారు పట్టణంలో నీరు నిల్వ ఉన్న ఖాళీ స్థలాలలో దోమల నివారణ కొరకు ఆయిల్ బాల్స్ వేయటం మురుగు కాల్వలలో యాంటీ లార్వల్ ఆయిల్స్ స్ప్రే చేయటం జరుగుచున్నదని, అదే విధంగా ప్రజలు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను భుజించకుండా, వేడి పదార్థాలానే తీసుకోవాలని సూచించారు. కార్యక్రమాని శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, శానిటరి సెక్రటరీలు యం. సురేంద్ర, వి. పవన్‌కుమార్‌లు పర్యవేక్షించారు.

## రహదారి మరమ్మతులు చేపట్టిన వాహనదారులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని గణేశునిపల్లె నుండి వి.బైలు వెళ్ళు పంచాయతీరాజ్ రహదారి గతకొన్ని సంవత్సరాలుగా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి అత్యంత ప్రమాదకరంగా ఉండి ఆటో డ్రైవర్లు, వాహనదారులు తీవ్రఇబ్బందులు పడుతున్న విషయాన్ని పలుమార్లు ప్రజాప్రతినిధుల, అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోకుండా మరమ్మతులు చేపట్టకపోవడంతో ఆటోడ్రైవర్లు వాహనదారులు స్వంతఖర్చుతో రహదారి మరమ్మతులు చేపట్టారు. రహదారి గుంతలకు గ్రావెల్ వేయించి జెసిబితో చదునుచేసి ప్రమాదాల నివారణకు తగుజాగ్రత్తలు తీసుకున్నారు. ప్రతిరోజూ గణేశునిపల్లె నుండి చెన్నపునాయునిపల్లె, వి.బైలు గ్రామాలకు ఆటోలు, జీపులు, మోటారు బైకులు వందలాదిగా రహదారిపై ప్రయాణం చేయవలసి వస్తున్నది. ఇప్పటికైనా ప్రభుత్వపెద్దలు,ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గణేశునిపల్లె వి.బైలు రహదారికి శాశ్వత మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతూ రహదారి మరమ్మతులు చేపట్టిన ఆటోడ్రైవర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మంగమూరులో ఎన్నికల జరపాలని హైకోర్టులో పిటిషన్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగమూరు గ్రామపంచాయతీకి వెను వెంటనే ఎన్నిక లు నిర్వహించాలని కోరుతూ మంగమూరుకు చెందిన టిడిపి నేత నీటి సంఘం అధ్యక్షులు అబ్బూరి శీను ఈ మేరకు హైకోర్టులో కేసు దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు 30684 కేసు నెంబర్ ను కేటాయించారు. గతంలో మంగమూరు గ్రామపంచాయతీని ఒంగోలు కార్పొరేషన్ లో విలీనం చేస్తూ ఎన్నికల నిర్వహించాలని కార్పొరేషన్ అధికారులు చర్యలు చేపట్టారు. దీనిపై సదరు టిడిపి నేత అబ్బూరి శ్రీను మంగమూరును గ్రామపంచాయతీ కింద ఎన్నికల నిర్వహించాలని కోర్టుకు వెళ్లారు. కోర్టు కూడా గ్రామ పంచాయతీ కింద ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. చాలా కాలం ఇదే సమస్య పట్ల మంగమూరుకు ఎన్నికలు నిలిచాయి. గత 13 సంవత్సరాల నుండి హైకోర్టులో మంగమూరు గ్రామపంచాయతీ ఎన్నికల వివాదం కొనసాగినది. ఈ ఏడాది జూన్ నెలలో మంగమూరు గ్రామపంచాయతీకి ఎన్నికల నిర్వహణకు కోర్టు పెండింగ్ అన్ని ముగిసాయి. జిల్లాలో ఇటీవల కొండేపి తోపాటు మంగమూరుకు కూడా ఎన్నికలు నిర్వహించవలసి ఉన్నది. అయితే ఎన్నికల నిర్వహణ అధికారులు కొండేపికి పంచాయతీ ఎన్నికలు నిర్వహించి మంగమూరు గ్రామపంచాయతీకి ఎన్నికలను నిలిపివేశారు. దీంతో సదరు టిడిపి నేత అబ్బూరి శీను మంగమూరు గ్రామపంచాయతీకి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టులో మరల కేసు దాఖలు చేశారు. హైకోర్టు దీనికి నెంబర్ కూడా కేటాయించారు. మంగమూరు గ్రామపంచాయతీకి ప్రస్తుతం ఎన్నికలు నిర్వహణకు ఎటువంటి కోర్టు పెండింగులు లేవు. రాష్ట్ర ఎన్నికల అధికారులు మంగమూరు గ్రామపంచాయతీకి ఎన్నికల నిర్వాణకు అన్ని అడ్డంకులు తొలగిపోయాయన్నారు.

## మహిళా లోకాన్ని మరోసారి వంచించిన చంద్రబాబు

భట్టిప్రోలు, మేజర్ న్యూస్.రాష్ట్రంలో మహిళలను మరోసారి చంద్రబాబు మోసం చేశారని వైఎస్ఆర్సిపి బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ సిరాజుద్దీన్ అన్నారు.శుక్రవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీకు ముందు డైలాగ్ చూస్తే చంద్రబాబు"ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.నేనే డ్రైవర్ని.సేఫ్ డ్రైవర్ ని. మా చంద్రన్న చెప్పాడు.నేను ఏ ఊరికి పోవాలన్నా కండక్టర్ గాని డ్రైవర్ గాని ఎక్కడికి అని అడగడానికి వీల్లేదు.పని చేయాలంటే పలానా ఊరికి పోతా!.. పుట్టింటికి పోతా!నాకు చంద్రన్న ఇచ్చినహక్కు,ఎవరైనా అడిగితే చంద్రబాబు నాయుడు ఉన్నాడు అని చెప్పమన్నాడు.అదే విధంగా ఎన్నికల సమయంలోకూటమి పార్టీలు ప్రజల్లోకి వదిలిన అడ్వర్టైజ్మెంట్ చూస్తే,ఒక కుటుంబంలో ఒక ఆడపడుచు ఒక పుస్తకంలో వరుసగా తాను దర్శించుకునే ఆలయాల లిస్టును రాసుకుంటుంది అందులో తిరుపతి, శ్రీకాళహస్తి,కాణిపాకం, శ్రీశైలం అంటూ లిస్ట్ రాసుకుంటుంది. ఈ ఫ్రీ బస్సు కూడా అంతే అరకొరే,ఆర్టీసీకి రాష్ట్రంలో సుమారుగా 12000 బస్సులు ఉంటే 6000 బస్సులు మాత్రమే ఉచిత బస్సు సదుపాయాన్ని మహిళలకు వర్తింపజేశారు. పల్లె వెలుగు,అల్ట్రా పల్లె వెలుగు,సిటీ ఆర్డినరీ,సిటీ మెట్రో ఎక్స్ప్రెస్ ఈ బస్సులకు మాత్రమే వర్తింపజేశారు. పల్లె వెలుగు అయినా అల్ట్రా పల్లె వెలుగు అయినా సిటీ ఆర్డినరీ అయిన మెట్రో సిటీ ఇవి సగటున ప్రయాణించే రూట్ 40 -50 కిలోమీటర్లు దాటదు,ఇక ఎక్స్ ప్రెస్బస్సులు ఏవి కూడా గరిష్టంగా 150 కిలోమీటర్ల మించి ఎల్లవు వీటి సంఖ్య చాలా తక్కువ. వాస్తవంగా మీరు రాష్ట్రంలో ఉచిత ప్రయాణాన్ని అమలు చేయాలంటే రాష్ట్రంలో ఒక చోట నుంచి ఇంకో చోటికి వెళ్లే బస్సులు డీలక్స్,అల్ట్రా డీలక్స్, వెన్నెల,ఇంద్ర,గరుడ వంటి బస్సులున్నాయి వాటిలో ఎక్కనిస్తారా స్పష్టత ఇవ్వాలని కోరారు.





## అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా: ఎస్సై తిరుపతిరావు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం హార్బర్ లోని ఎస్ఐ కె. తిరుపతిరావు శుక్రవారం డ్రోన్ కెమెరాతో పరిస ప్రాంతాలను పరిశీలించి నిఘా పెట్టారు. హార్బర్ పరిస ప్రాంతాలు దట్టమైన అడవి ప్రాంతాలు కనుక మాదకద్రవ్యాలు నిర్మూలన, బహిరంగ మద్యపానం, పేకాటలు, కోడి పందెములు, నివారణ చర్యలో భాగంగా పరిస ప్రాంతాలలో డ్రోన్ కెమెరాతో నిఘా పెట్టినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.



## పిడుగుపాటుకు యువకుడి మృతి

**– గోనా దానయ్య పార్థివ దేహానికి పలువురు నివాళి**

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వీరరామపురం వైస్ సర్పంచ్ గోనా దానయ్య గురువారం సాయంత్రం పిడుగుపాటుకు మరణించారు మృతదేహాన్ని కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ఎస్ఐ కె.మాధవరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించారు అనంతరం శుక్రవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు దానయ్య మృతికి వీరరాంపురం వాసులు హఠాత్తు మరణాన్ని జీర్ణించుకోలేని పరిస్థితిలో తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. నందనవనం ఎంపిటిసి సూరిశెట్టి నారాయణస్వామి, ఉమ్మనపల్లి సర్పంచ్ కొదమల ప్రసన్న, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ రావినూతల కోటయ్య మాదిగ, కత్తి తిరుపాల్, కత్తి అశోక్, ఆలా శివ, కొండెపోగు రాబర్ట్, బంక నరసింహులు, తదితరులు నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతునికి కుమారుడు కుమార్తె కలదు నివాళులర్పించారు.



## కాసింబీకి సిపిఎం నాయకులు ఘన నివాళి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: సిపిఎం ప్రకాశం జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్ ఆఫీసు కార్యదర్శి కామ్రేడ్ ఎస్.కె.అమీర్ తల్లి షేక్ కాశింభీ (85) గురువారం ఉదయం10:30లకు అనారోగ్య కారణాలతో మరణించారు. వారి స్వగ్రామం హనుమంతునిపాడు మండలం దొడ్డి చింతల గ్రామంలో కాశింబీ భౌతిక కాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె.మాబు, కార్యదర్శి వర్గ సభ్యులు జీవి.కొండారెడ్డి, సయ్యద్ హనీఫ్, చీకటి శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు వై.సిద్దయ్య, జాలా అంజయ్య, కనిగిరి,పామూరు, హెచ్.యం.పాడు, వెలిగండ్ల, సిఎస్‌పురం సిపిఎం మండల నాయకులు పీసీ.కేశవరావు, బడుగు వెంకటేశ్వర్లు, ఊసా వెంకటేశ్వర్లు, పిల్లి తిప్పారెడ్డి, కెవిపియస్ జిల్లా కార్యదర్శి బి.రఘు రామ్, సిపిఎం సోషల్ మీడియా జిల్లా బాధ్యులు కె.గురుస్వామి, రజక వృత్తిదారుల సంఘం నాయకులు రాయళ్ల మాలకొండయ్య, బి.వెంకటరావు, ఎస్.సుబ్బారెడ్డి, వినోద్, నరేంద్ర, రవి తదితరులు కాసింబి భౌతికకాయానికి నివాళులర్పించారు.

## చెంచు గిరిజన గూడెంలలో చీరలు పంపిణీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఎర్ర కురువ, చిలకచర్ల గూడెం, పెద్దారుట్ల, చెంచుకుంట గూడెంలలో నివాసముంటున్న గిరిజన మహిళలకు గిరిజన పిల్లలకు జెఎస్ఆర్ ఫ్రెండ్స్ వారి ఆధ్వర్యంలో చీరలు, పలకలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. చెంచు గిరిజన గూడెంలో ఉంటున్న చెంచు గిరిజన మహిళలకు చీరలు, పలకలు నోటు బుక్స్ పంపిణీ చేసిన జెఎస్ఆర్ ఫ్రెండ్స్ సంస్థ సెల్వ రాజ్ కిరణ్ నాయక్ వారి సహకారంతో, కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై.ఆశీర్వాదం, అధ్యక్షులు ధ్వంసం వెంకటేశం, పి.ఆనంద్, పి.కిరణ్, పి.గాలయ్య, చిన్నోడు, బయన్న, అంకమ్మ, పోతమ్మ, బయమ్మ, వీరమ్మ, నాగమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.